

# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

మంగళవారం 25, మార్చి 2025



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 304 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**




తిరుపతిటౌన్,మార్చి 24,మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా

పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి,రోజ్ మా%శీ%డ్, శివ శంకర్ నాయక్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -201, సర్వే అండ్ ల్యాండ్స్ - 10, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -17, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ - 1, పోలీస్ -16, పంచాయతీ రాజ్ -24, సోషల్ వెల్ఫేర్-1, ఐసిడిఎస్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -3, పంచాయతీరాజ్ ఇంజనీర్ - 1, సివిల్ సప్లై - 9, ఏపీఎస్పీడీసీఎల్ -2, రూరల్ డెవలప్మెంట్ -5, సర్ఫ్- 2, ఆర్డబ్ల్యూఎస్ -6, నేషనల్ హైవే - 1, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్-1, ఏపీఐఐసి -2, డిజెబిలిటీ - 1, వెరసి మొత్తం 304 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## టీటీడీకి రూ.16.67లక్షలు విరాళం



తిరుమల,మార్చి,24,మనం న్యూస్: విజయవాడ కు చెందిన ఎన్.శ్రీరామ్ ప్రసాద్ సోమవారం శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116/- విరాళంగా అందించారు. కాకినాడకు చెందిన ఎలైట్ ఇన్స్టుమెంట్స్ మేనేజింగ్ పార్టనర్ సూర్య నారాయణ రెడ్డి రూ.6,66,000 టీటీడీకి విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను టీటీడీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు లేవు, ఇంటి పట్టాలు మంజూరు చేయాలి



**వివిధ మండలాలకు చెందిన యానాదులు (గిరిజనులు) అర్జీలను జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు.**

(చిత్తూరు, మార్చి 24మనం న్యూస్) : ప్రజా సమస్యల పరిస్కార వేదికలో ప్రజల అందజేసిన సమస్యలన అర్జీలను సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కొత్త స్పందన హాల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో బాగంగా పెనుమూరు, వెదురుకుప్పం మండలాలకు చెందిన గిరిజనులు, సమస్యలు ఇండ్ల స్థలాలు లేవు,ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని,బర్రెలగ్రౌండ్ ఇతరులు అక్రమించుకున్నారని ఈ సమస్యలు పరిష్కరించాలని

**కోరుతూ అర్జీల ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు అందజేశారు.**

అందులో కొన్ని అర్జీల సమస్యల వివరాలు : 1.పెనుమూరు మండలం, కలవకుంట పంచాయతీ, విజయనగరం ఎస్టీ కాలనీకి చెందిన వై.కల్యాణి,కె.గౌరీ,యామని, పుష్ప చిన్న పాప గిరిజన మహిళలు మాకు సొంతంగా ఇండ్లు లేక పూరి గుడిసెలో ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ జీవిస్తున్నామని ఎన్ని సార్ల అర్జీలు పెట్టుకున్న మా సమస్య తీరలేదని మా పై దయవుంచి ఇంటి పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ అర్జీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

2.వెదురుకుప్పం మండలం,బ్రాహ్మణ పల్లి ఎస్ సి కాలనీకి చెందిన కవిత,రాధిక ఇరువురి కి ఇండ్లు లేవని కొన్ని సంవత్సరాలుగా అధికారులకు,రాజకీయ నాయకులు అర్జీలు ఇస్తున్నాను ఇంత వరకు ఎవ్వరు మా పై దయ చూపలేదని ఇప్పటికైనా మాకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలని కోరుతూ కవిత,రాధికా అర్జీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

3. వెదురు కుప్పం మండలం, యనమల మంద పంచాయతీ, శ్రీనివాసపురం, యానాదుల కాలనీ కి చెందిన బర్రెలగ్రౌండ్ కు సంబంధించి భూమిని అగ్రకూలస్థులు అక్రమించుకున్నారు.గతం లో మండల,జిల్లా స్థాయి అధికారులు చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన మా సమస్య పరిష్కారం చేయలేదని, మాపై దయవుంచి. స్మశాన వాటికి స్థలము కేటాయించాలని యం.యుగంధర్,యం. నాగేశ్వర రావు, యం. గురవయ్య యం. రాజేంద్రయ,కె.శివ,గుర్రమ్మ,నాగమ్మ,రాజమ్మ,వసంతమ్మరామయ్య అర్జీని కలెక్టర్ గారికి అందజేశారు.

మీ సమస్యల అర్జీలను పరిశీలించి పరిష్కరం చేయుటకు సంబంధిత శాఖలదికారుల కు ఆదేశాలు ఇవ్వడంజరుగుతుందని, మీ సమస్యలు నిర్ణిత గడువులోగా పరిష్కరం కాకపోతే మళ్ళీ





## వై ఎన్ టి యు కలిగిరి లో జరిగిన ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మ్యాచ్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

మార్చ్ 24 మనం న్యూస్ నారాయణవనం: మార్చి 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు వై ఎన్ టి యు కలిగిరి లో ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మ్యాచ్ జరిగినది ఇందులో పలు ఇంజనీరింగ్ కళాశాలల నుండి వివిధ స్పోర్ట్స్ కాంపిటేషన్లు విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో హ్యాండ్ బాల్ పోటీల్లో మొత్తం 12 ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పోటీ పడక నారాయణ వనంలోని సిద్ధార్థ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు విన్నర్ గా నిలిచారు మెకానికల్ నుండి ముని మోహన్. సురేంద్ర. ఓబులేసు. కిషోర్ బాబు. కిరణ్ సి ఎస్ ఈ నుండి విజయ్ మోహన్. జ్ఞానేశ్వర్. శివశంకర్ రెడ్డి. రఫీ. ఈసీఇ నుండి శ్యామ్ రాజ్. దిలీప్. ప్రవీణ్.ఇ ఇ ఇ. నుండి కేశవ. విన్నర్స్ విజేతలుగా నిలిచారు అదే విధంగా 24 కళాశాలల నుండి వాలీబాల్ కాంపిటేషన్ లో పోటీ పడగా సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు విన్నారుగా నిలిచారువారి పేర్లు ఇ సి ఈ నుండీ రేవంతకుమార్.సురేషకుమార్.రోహిత్.చిరంజీవి.జగదీష్.సి ఎస్ ఈ. నుండీ బహదీప్ చంద్.తులసిరం.పవన్.అజయ్.ధనుంజయ. స్టాలిన్.సివిల్ నుండీ బోస్ లు విజేతలుగా నిలిచారాని పిజికల్డైరెక్టర్ సూరిబాబు తెలిపారు.సోమవారం గెలుపొందిన విద్యార్థులందరిని అభినందిస్తూ విద్యార్థులు చదువు ఉ తోపాటు క్రీడాలో కూడా రానించాలని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి.జనార్దనరాజు తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు. మెడల్స్ సిల్డులు అందుకున్నారు.




## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం అవగాహన పై మేఘా ర్యాలీ

తిరుపతి, మార్చి 24 : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పై మెగా ర్యాలీ సోమవారం ఉదయం 8.30 గంటలకు తిరుపతి ఎస్.వి. మెడికల్ కాలేజ్ నుండి రుయా ఆసుపత్రి వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంవత్సరము టి. బి. దినోత్సవం యొక్క అంశం ఏమనగా "అవును టి. బి. ని అంతం చేయగలం అంకితం, పెట్టుబడి, అందించు సేవలతో ".ఈ భారీ ర్యాలీ ప్రారంభించ బడినది. ' క్షయ నివారణ మన అందరి భాధ్యత' క్షయ రహిత సమాజం మన అందరి ధ్యేయం" చేయి చేయి కలుపుదాం క్షయ వ్యాధిని అరికడదాం'వంటి నినాదాలతో ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం భువన విజయం మెడికల్ కాలేజి ఆడిటోరియం లో వరల్డ్ టి బి డే పై సమావేశము నిర్వహించ బడినది. పలువురు వక్తలు క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్స తదితర అంశాల గురించి ప్రసంగించడం జరిగినది. ఈ సంవత్సర కాలం లో టి. బి. వ్యాధి నివారణ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి మరియు టి. బి. ముక్త్ భారత కార్యక్రమం లో ఎంపికైన 24 పంచాయతీలకు అవార్డ్స్ ప్రధానం జరిగినది. ఈకార్యక్రమంలో రుయా హాస్పిటల్ టిబి సిడి డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావ్, ఎస్.వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, డి ఎల్ ఎ టి ఓ డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ ప్రేమానంద్ రిటైర్డ్ ప్రొఫెసర్ టిబిసిడి డిపార్ట్ మెంట్ (%ాఎ==+ఎ%), డాక్టర్ శ్రీ హరి రావ్(%×పీూ%), డాక్టర్ రవిరాజు అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫాండేషన్ పఘుత్వేతర సంస్థ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచంద సేవా సంస్థలు పాల్గొన్నారు.

# రూ.5,258.68 కోట్లతో టీటీడీ 2025-26 బడ్జెట్




**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుమల,మార్చి24,మనం న్యూస్ : 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రూ.5,258.68 కోట్ల బడ్జెట్ను టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదించిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసిందని ఆయన వివరించారు.తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో జె.శ్యామలరావుతో కలసి సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యాంశాలు...... పోటు కార్మికులకు మరింత మెరుగైన వైద్య సహాయంతో పాటు జీతం పెంపుపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఈవోకు ఆదేశం.- కొడంగల్, కరీంనగర్, ఉపమాక, అనకాపల్లె, కర్నూలు, ధర్మవరం, తలకోన, తిరుపతి గంగమ్మ ఆలయాల పునః నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం. - శ్రీవారి అన్నప్రసాదాలకు ఆర్గానిక్ ఉత్పత్తులకు సంబంధించిన దాతల డొనేషన్ పాసు బుక్కులను రద్దు చేయాలని నిర్ణయం. - తిరుమలలోని వీఐపీ మరియు నాన్ వీఐపీ అతిథి గృహాలలో కొన్నింటిని తొలగించి పునః నిర్మాణం చేపట్టేందుకు, మరికొన్నింటిని ఆధునీకరించేందుకు నిర్ణయం. - తిరుపతిలో అలిపిరి వద్ద సైన్స్ సిటీ మరియు మ్యూజియం ఏర్పాటుకు గతంలో కేటాయించిన 20 ఎకరాల భూమి రద్దు చేస్తూ నిర్ణయం. - తిరుమలలో లైసెన్స్ లేని హాకర్స్ను గుర్తించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం. - వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులకు ఆఫ్లైన్లో శ్రీవారి దర్శనం కల్పించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని నిర్ణయం. భక్తుల విజ్ఞప్తి మేరకు ఉదయం 5.30 గంటలకు శ్రీవారి బ్రేక్ దర్శనం సమయం మార్చే అంశాన్ని పరిశీలనకు నిర్ణయం. టిటిడి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సుపథం ద్వారా ఆరు టికెట్లు మంజూరు చేయాలని నిర్ణయం. టిటిడి కళాశాలలో గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న 151 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం. నూతన ఆగమ సలహామండలి మండలి ఏర్పాటుకు ఆమోదం. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూరుకు ఆమోదం.

సమావేశానికి ముందు టీటీడీ ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతికి సంతాపంతెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించిన పాలకమండలి.

## మెన్ అండ్ ఉమెన్ బాడీ బిల్డింగ్ పోటీలు

3లో



# సకాలంలో పన్నులు వసూలు చేయండి





**స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని మొదటిస్థానంలో నిలపండి.**

**కమిషనర్ ఎన్.మౌర్య**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో అన్ని పన్నులు సకాలంలో వసూలు చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు, స్వచ్ఛ సర్వేక్షన్ లో ర్యాంకింగ్, నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024-2025 సంవత్సరానికి ఇంటి పన్నులు, నీటి పన్నులు, భూగర్భ డ్రైనేజి పన్నులు ఖాళి జాగా పన్నుల బకాయిలు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. పన్నులు చెల్లించని నీటి కొళాయి కనెక్షన్, విద్యుత్ శాఖ వారి ద్వార ఇంటి కరెంటు కన్నెక్షన్లు డిస్కనెక్ట్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కువ మంది పన్నుల మినహాయింపు వస్తుందనే ఉద్దేశ్యంతో చెల్లించడం లేదని అధికారులు తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లిస్తే ఏదైనా మినహాయింపు వస్తే కచ్చితంగా అందరికీ వర్తింపు చేస్తామని చెప్పారు.

స్వచ్ఛ సర్వేక్షన్ తిరుపతిని మొదటి స్థానంలో నిలపండి. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ తిరుపతిని మొదటిస్థానంలో నిలిపేందుకు ప్రజలతో కలసి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. తిరుపతి నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపడుతున్నామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు అందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ ప్రజల మొబైల్స్ ద్వారా మంచి అభిప్రాయంతో ఓటింగ్ వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా తిరుపతిని మొదటిస్థానంలో నిలిపేందుకు వీలుంటుందని అన్నారు. నగరంలోని ప్రజలు %ఫ్ట్రిజూ//ంఎఎబతీఝఅ.శీతీస్ర%. ద్వారా ఓటు వేసి మన నగరాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. నగరంలో చెత్త కుప్పలు ఉన్నా, పారిశుద్ధ్యం లోపించినా, డ్రెయినేజీ కాలువలు శు భ్రం చేయకున్నా టోల్ ఫ్రీ నెంబర్లు 0877-2256766, 9000822909 కాల్ చేయాలని ప్రజలకు తెలిపారు. ప్రతి రోజూ మీ ఇంటి వద్దకు చెత్త వాహనం వస్తోందని అందరూ తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలని ప్రజలను కోరారు. అలా కాకుండా రోడ్లమీద, కాలువల్లో చెత్త వేస్తే అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మహాపాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, తదితరులు ఉన్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు.**

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా, 51 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ , కార్పొరేటర్ రాధాకృష్ణ పాల్గొని పెండింగ్ లో ఉన్న టి.డి.ఆర్. బాండ్లు వెంటనే మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిటిడి పరిపాలనా భవనం పక్కన వేసిన రోడ్డున పూర్తిగా వేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కొరకు డబ్బులు కట్టామనీ %ఖ% డబ్బులు ఇప్పించాలని, పద్మావతి నగర్ లో నీటి వసతి కల్పించాలని, తమ స్థలంలో నిర్మించుకున్న ప్రహరిని ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించారని, తన భర్త మునిసిపల్ వాహనం ప్రమాదంలో మరణించారని తనకు న్యాయం చేయాలని, వినాయక స్వామి గుడి నిర్మాణం చేస్తుంటే ఆటంకం కల్పిస్తున్నారని, కొత్తపల్లి నలంద స్కూల్ ప్రాంగణాన్ని నలంద నగర్ గా పేరు మార్చాలని, నగరంలో నీటి వ్యాపారం ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# జిల్లలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్**

**క్రికెట్‌ను ఇష్టపడటం తప్పు కాదు, కానీ బెట్టింగ్ వ్యసనంగా మారితే జీవితం నాశనమవుతుంది.**

**కొన్నిసార్లు, బెట్టింగ్‌లో ఓడిపోవడం కేవలం మీ జీవితాన్ని మాత్రమే నాశనం చేయదు, అది కుటుంబ సభ్యుల ప్రాణాలను కూడా తీసేస్తుంది.**

**బెట్టింగ్ మాయలో పడితే, చివరికి కన్నీరు, బాధ, అప్పులు మాత్రమే మిగులుతాయి!"**

**"బెట్టింగ్ ఎప్పుడూ నష్టమే %-% చివరికి జీవితాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును కూల్చేస్తుంది!"**

**బెట్టింగ్ కంటే జీవితాన్ని ప్రేమించండి %-% మీ కుటుంబాన్ని కాపాడుకోండి! %-% జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్.**



(చిత్తూరు,మార్చ్ 25,మనం న్యూస్,): దేశంలో ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమైన నేపథ్యంలో, బెట్టింగ్ కార్యకలాపాలు పెరిగే అవకాశముండటంతో బెట్టింగ్ కు పాల్పడే వారిపై మరియు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ, చిత్తూరు జిల్లా ఎస్పీ గారు ప్రజలకు, ముఖ్యంగా యువతకు ముఖ్యమైన హెచ్చరికలు చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ గారు మాట్లాడుతూ... క్రికెట్ అనేది భారతదేశంలో ఒక ఆట కంటే ఎక్కువ, ఇది ఒక భావోద్వేగం, ఒక సంస్కృతి. కానీ ఈ ఆటను ఆస్వాదించడం ఒకటైతే, దానిపై బెట్టింగ్ చేయడం మరొకటి. బెట్టింగ్ అనేది ఒక వినోదం కాదు, అది ఒక వ్యసనం, ఒక విష చక్రం, ఇది జీవితాలను నాశనం చేస్తుంది. బెట్టింగ్ వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోయి, అప్పుల ఊబిలో పడుతూ, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. కొన్ని కేసుల్లో తీవ్ర ఒత్తిడితో బెట్టింగ్‌లో భారీగా నష్టపోయిన వారు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టారని, అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు స్పష్టం చేశారు. బెట్టింగ్ నిర్వహణ, ప్రోత్సాహించడం లేదా పాల్గొనడం నేరం అని హెచ్చరిస్తూ, బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలందరూ క్రికెట్‌ను కేవలం ఒక క్రీడగా ఆస్వాదించాలి, కానీ బెట్టింగ్ మాయలో పడకూడదు అని ఎస్పీ గారు సూచించారు. క్రికెట్ చూసే ప్రతి ఒక్కరూ ఆటను ఆస్వాదించాలి, కానీ కొందరు దీన్ని అవినీతిమయమైన డబ్బు ఆడించే ఆటగా మార్చుకున్నారు. మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడు ఎంత స్కోరు చేస్తాడో, ఏ బౌలర్ వికెట్లు తీయగలడో అంటూ చిన్న మొత్తాలతో ప్రారంభమైన బెట్టింగ్, చివరకు అన్నీ కోల్పోయే స్థాయికి తీసుకెళ్తుంది. ఆర్థిక నష్టాలతో కుటుంబ జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా, బాధ్యతాయుతంగా జీవించాలని కోరారు. అధిక మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మి బెట్టింగ్ మాఫియా వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ ముఠాల చేతిలో మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేస్తామన్నారు. బెట్టింగ్ సంబంధిత సమాచారం అందించిన వారి గోప్యతను కాపాడుతామని, నేరస్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న లేదా ప్రోత్సహిస్తున్న ఎవరి గురించి అయినా సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 లేదా చిత్తూరు పోలీస్ %ఔష్ట్రఝఖజూజూ% నంబర్ 9440900005 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా

# "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం...

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.**





(చిత్తూరు,మార్చ్25,మనం న్యూస్):- సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 45 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు, %ఖ్రూా%. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలోలి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు, %ఖ్రూా% ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి,జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి గారిని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబుని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది,"లి అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.

## సచివాలయాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా





మదనపల్లి, మార్చి 24,మనం న్యూస్ : మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోమవారం మండలం లోని కురవంక సచివాలయాన్ని, అదేవిధంగా పట్టణంలోని 28వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎమ్మెల్యే సచివాలయం తనిఖీ నిర్వహించిన సమయంలో ఇద్దరు సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉండడంతో హాజర నమోదు రిజిస్టర్లు నందు సంతకాలు పెట్టి సచివాలయంలో అందుబాటులో లేని సిబ్బంది పై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు ఎంపీడీవో తాజ్ మస్రూర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5:00 వరకు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది సచివాలయంలో అందుబాటులో లేకపోవడం బాధిత్యా రహిత్యమని ఆవేశం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు టీడీపీ నాయకులు బెల్లి రెడ్డిప్రసాద్, వినోద్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కట్ట దొరస్వామి నాయుడు తదితరులు ఉన్నారు.



## నగరపాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ..

(చిత్తూరు,మార్చ్25,మనం న్యూస్) : నగరపాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగరపాలక పరిధిలో పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతులను కమిషనరుకు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతులపై సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ -6, రెవెన్యూ -3, టౌన్ ప్లానింగ్ -1, పబ్లిక్ హెల్త్-1 చొప్పున మొత్తం 11 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**చిత్తూరు మాజీ శాసనసభ్యులు సీకే బాబు ఏ సికే జయచంద్రా రెడ్డి గారికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు. సోమవారం ఉదయం కట్టమంచిలోని సీకే బాబు గారి స్వగృహానికి వెళ్లి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.**

## పి జి ఆర్ ఎస్ కు 299 అర్జీలు :జిల్లా కలెక్టర్



(చిత్తూరు, మార్చి 24,మనం న్యూస్): పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. మొత్తం: 299 అర్జీలు ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవిన్యూ శాఖకు సంబంధించి 247, పోలీస్ 12, పంచాయతీ రాజ్ 4, జిల్లా విద్యాశాఖ 3, డి ఆర్ డి ఏ 24, ఐసిడిఎస్ 1, మున్సిపల్ కమిషనర్ చిత్తూరు 1, సివిల్ సప్లైస్ 2, డి సి సి బి బ్యాంక్ 2, విద్యుత్ శాఖ 2, మెప్మా 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ టి బి దినోత్సవం సందర్భంగా చౌడేపల్లి లో ర్యాలీ.




చౌడేపల్లి మార్చి 24 మనం న్యూస్: ప్రపంచ టి బి దినోత్సవ సందర్భంగా చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి పవన్ కుమార్ ప్రసంగిస్తూ15 రోజులు మించి దగ్గు సాయంత్రం వేల జ్వరం గళ్ళలో రక్తం అకారణంగా బరువు తగ్గడం వంటివి క్షయ వ్యాధి లక్షణాలు అన్నారుటి బి మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయన్నారుపుట్టిన బిడ్డకు తొలి రోజే టీకాలు వేయడంతో చిన్న వయసులో టి బి నుంచి రక్షణ కల్పించవచ్చునన్నారుటి బి వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం నెలకు రూ 500లు అకౌంట్ లో జమ చేస్తుందన్నారు ఈ నగదును పౌష్టికాహారం కోసం వినియోగించించు కోవాలన్నారు టి బి పేషెంట్ల వివరాలు నిక్షయ్ ఆప్ లో వివరించారుపేషెంట్లు పౌష్టికాహారం తో పాటు ప్రోటీన్లు ఎక్కువ గల పదార్థాలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓపార్వతమ్మపి హెచ్ ఎన్ కృష్ణవేణమ్మసూపర్ వైసర్ రెడ్డెమ్మ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## దిగువపల్లి పంచాయతీకి వేలంపాట ద్వారా రూ 13.75 లక్షల ఆదాయం.



చౌడేపల్లి మార్చ్ 24 మనం న్యూస్: మండలంలోని దిగువపల్లి పంచాయతీలో వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ 13.75.500లు ఆదాయంగా సమకూరినట్లు ఈవోఆర్డీ కృష్ణవేణి తెలిపారు సోమవారం దిగువపల్లి సచివాలయంలో నిర్వహించిన వేలం పాటల్లో సంవత్సర కాలం పాటు పంచాయతీ పరిధిలో ఐస్ క్రీములు విక్రయించుకునే హక్కుకు జరిగిన వేలంపాటలో మణికంఠ రూ 1,70,500లు హెచ్చుగా పడి పాటను దక్కించుకున్నారన్నారు అదేవిధంగా పంచాయతీ పరిధిలోనే చికెన్ దుకాణాలు నిర్వహించుకునే హక్కును సోమశేఖర్ రూ 12,05,000లు హెచ్చుగా పాడారన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో అహోబిలం మఠాధిపతి.



తిరుచానూరు, మార్చి 24 (మనం న్యూస్) శ్రీ పద్మావతి అమ్మవారిని అహోబిల మఠం 46 వ జీయర్ రంగనాథ యతీంద్ర మహదేశికన్ సోమవారం ఉదయం దర్శించుకున్నారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన అహోబిలం మఠాధిపతి రంగనాథ యతీంద్ర మహదేశికన్ కు పెద్ద మర్యాదతో ఘన స్వాగతం లభించింది. ముందుగా ఆలయానికి చేరుకున్న మఠాధిపతికి ఆలయ అధికారులు, అర్చకులు శటారి మర్యాదతో వేదమంత్రోచ్ఛారణ నడుమ స్వాగతం పలికారు. శ్రీ పద్మావతి అమ్మవారి ధ్వజస్తంభానికి మఠాధిపతి మ్రొక్కుల తీర్చుకున్న అనంతరం మూల మూర్తిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు శేష వస్త్రాన్ని సమర్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈ.వో గోవింద రాజన్, ఏ.ఈ..ఓ. దేవరాజులు, ఏవిఎస్వో వై. సతీష్ కుమార్, సూపరింటెండెంట్ రమేష్, వి.ఐ. రాము, అర్చకులు బాబు స్వామి, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


## నల్ల గంగమ్మ జాతరలో అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు.

**డిఎస్పి కే నరసింహమూర్తి.**



శ్రీకాళహస్తి మార్చి 24, మనం న్యూస్: ప్రశాంత%శీ% గా నల్ల గంగమ్మ జాతరను నిర్వహించుకోవాలని అల్లర్లను సృష్టిస్తే చర్యలు తప్పవని శ్రీకాళహస్తి డిఎస్పి కె.నరసింహమూర్తి అన్నారు. సోమవారం డిఎస్పి కార్యాలయంలో నల్ల గంగమ్మ జాతర నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ వాతావరణం లో నల్ల గంగమ్మ జాతరను నిర్వహించుకోవాలని జాతర నిర్వహణ కోసం ఎవరి దగ్గర బలవంతంగాడబ్బులు వసూలు చేయకూడదన్నారు.నల్ల గంగమ్మ జాతర సందర్భంగా ఎవరైనా సరే మద్యం తాగి అల్లర్లకు పాల్పడడం , రెచ్చగొట్టడం , ఈ వ్ టీచింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో భాగంగా ఎనిమిది మంది వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నల్ల గంగమ్మ ను దర్శించుకుని సాంప్రదాయ పద్ధతిలో జాతరను వైభవంగా జరుపుకోవాలని కోరారు.పోలీసులకు అందరూ సహకరించాలని కోరారు.

## గజవాహనం పై ఊరేగిన అలిమేలుమంగమ్మ



తిరుచానూరు, మార్చి 24 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు సోమవారం సాయంత్రం గజవాహనం పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాఢ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి ముఖ్యమండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు.అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు గజవాహనం పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ డిప్యూటీ ఈవో గోవింద్ రాజన్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ వాణి, ఏవిఎస్వో సతీష్ కుమార్, వి.ఐ. రాము, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ-కెలాగ్స్ వితరణ..
## ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పన



శ్రీసిటీ, మార్చి 24, మనం న్యూస్ : పిల్లలకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యం అని గుర్తించిన శ్రీసిటీ ఫౌండేషన్, స్థానిక పరిశ్రమలు సహకారంతో పరిసర ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద పలు క్రీడా వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇటీవల శ్రీసిటీ పరిధిలోని మాదనపాలెం, ఇరుగుళం జడ్పి హైస్కూళ్లు, రామచంద్రపురం, గొల్లవారిపాలెం, వానెల్లూరు ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా క్రీడా వసతులను కెలాగ్స్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసింది. కార్పొరేట్ సామాజిక భాద్యత చర్యల్లో భాగంగా సుమారు 8 లక్షలు వెచ్చించి, చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, జారుడుబండ, తిరుగుడు బల్ల (మెర్రిగో), సీస వంటి ఇతర పలు ఆట వస్తువులను అమర్చారు. క్రీడా వసతుల ఏర్పాటు కావడం పట్ల ఆయా పాఠశాలల సిబ్బంది మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## టిటిడి ఛైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన పోటు కార్మికులు, కాంట్రాక్ట్ లెక్చరర్లు



తిరుమల,మార్చి24,మనం న్యూస్: తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో పోటు కార్మికులకు జీతాలు పెంపు, టిటిడి విద్యా సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటుపై పోటు కార్మికులు, కాంట్రాక్ట్ లెక్చరర్లు టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తంచేశారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు నిర్ణయం తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తిరుమలలోని టిటిడి ఛైర్మన్ కార్యాలయంలో పలువురు పోటు కార్మికులు, టిటిడి కాలేజీల్లో పనిచేస్తున్న లెక్చరర్లు ఛైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీవారి భక్తులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**టిటిడి ఆస్తుల పరిరక్షణే ప్రథమ బాధ్యత**

**అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు**

**టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు**





తిరుమల,మార్చి24,మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. స్వామి వారి దయ, ఆశీస్సులతో ప్రపంచంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 21వ తేదీన తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా పలు ప్రధాన అంశాలపై స్పష్టత ఇచ్చారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు వాటిపై టిటిడి బోర్డు పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గత ప్రభుత్వ హయాంలో ముంతాజ్ హోటల్స్‌కు ఇచ్చిన భూ కేటాయింపులను రద్దు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టకుండా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నాము. ఇప్పటికే ఏడు కొండల ఆనుకుని వున్న భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విభాగాలకు చెందిన భూములను టిటిడి స్వాధీనం చేసుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా చూపడానికి, ఈ అంశంపై తదుపరి చర్యల కొరకు ప్రభుత్వానికి నివేదిస్తాం. – ముందుముందు శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని వున్న భూములలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే జరిగేలా ధార్మిక చట్టాల్లో సవరణలు తీసుకొస్తాము. శ్రీవారికి దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్తులను పరిరక్షించడం, వాటిని సద్వినియోగపరచడం ప్రధాన లక్ష్యంగా విస్తృత చర్యలు చేపడుతున్నాము. న్యాయస్థానాల్లో వివాదాల్లో ఉన్న స్వామివారి ఆస్తుల వివాదాలను వేగంగా విచారణ ప్రక్రియ పూర్తి అయ్యి సద్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుంది. శ్రీవారి పవిత్ర భూమిలో ఒక్క అంగుళం కూడా అనధికార ఆక్రమణలు ఉండకుండా చర్యలు తీసుకుంటాం. టిటిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ హిందూ ధర్మానుసారం మాత్రమే ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇతర మతస్థులను వారి హోదాకు తగినట్లుగా, వారి మనోభావాలకు భంగం కలగకుండా వివిధ ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వారిని బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో టిటిడి ఆలయాలు నిర్మించేందుకు ధృఢ సంకల్పంతో కార్యాచరణ అమలు చేస్తున్నాం.– ఇందుకోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలు రాశాం.– భూమి కేటాయింపులు అనుసరించి వేగంగా అన్ని రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని మొదలు పెడతాము. – రాష్ట్రంలోని చిన్న చిన్న పట్టణాలు, గ్రామాలు, దళిత వాడల్లో ఆర్థిక స్థోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిథిలావస్థకు చేరిన దేవాలయాలను పునరుద్ధరించాలని నిర్ణయించాము. కొత్త దేవాలయాల నిర్మాణ ప్రతిపాదనలకు కూడా ఆర్థిక సహకారం అందిస్తాం. ఈ కార్యక్రమాల కోసం శ్రీవాణి ట్రస్టు నుంచి ఆర్థిక సాయం అందించి, రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ మరియు నిర్మాణ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయిస్తాము. ఈ ప్రక్రియకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. నిరంతరాయంగా, ఎక్కడా రాజీపడకుండా దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఇటీవల అమరావతిలో శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో శ్రీవారి కళ్యాణాలు వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడతాం. ఈ సందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి టిటిడి ధర్మకర్తల మండలి ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఈ సమావేశంలో టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి టీటీడీ ఆర్థికసాయం

**రూ.కోటి మంజూరు చేసిన టీటీడీ పాలకమండలి**

**కృతజ్ఞతలు తెలిపిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**

తిరుమల: తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేస్తూ టీటీడీ పాలకమండలి తీసుకున్న నిర్ణయం పట్ల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలారావు, ఏఈవో, బోర్డు సభ్యులను సోమవారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ గతంలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సుకు టీటీడీ నిధులు కేటాయించేదని, తద్వారా టీటీడీ అనుబంధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, క్రీడాకారులు, స్థానికులు కాంప్లెక్సులోని క్రీడావసతులను వినియోగించుకునేవారన్నారు. శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక సహకరించాలని విజ్ఞప్తి చేశానన్నారు. ఇదే విషయాన్ని సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టామని, సీఎం ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర క్రీడాభివృద్ధికి టీటీడీ పాలకమండలి సహకరించడం సంతోషకరమన్నారు. తిరుపతి క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించంతోపాటు క్రీడల్లో వారు మరింత రాణించేందుకు టీటీడీ కేటాయించిన నిధులు దోహదపడతాయన్నారు. తిరుపతి క్రీడాకారులు కూడా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడుకు శాప్ ఛైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడుని కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి

**తిరుచానూరు రక్షక భటుల వలయంలో**

# ప్రశాంతంగా జరిగిన టూరిస్ట్ బస్టాండ్ వేలంపాట

**ఉమ్మడిగా పంచాయితీ టూరిస్ట్ బస్టాండ్ వేలంపాట చేజిక్కించుకున్న కూటమి ప్రభుత్వం**

**వైయస్సార్ సిపి 10 సంవత్సరాల టెండర్ ని వేర్లతో పెకలించి 2025 టెండర్ ని దక్కించుకున్న కూటమి ప్రభుత్వం**

**3 కోట్ల 51 ఒక లక్ష రూపాయలుపలికిన తిరుచానూరు ప్రైవేట్ టూరిస్ట్ బస్టాండ్ ... చేజిక్కించుకున్న తిరుపతి రూరల్ జనసేన అధ్యక్షుడు వెంకట్ రాయల్...**





తిరుచానూరు, మార్చి 24 (మనం న్యూస్) తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం తిరుచానూరు మేజర్ గ్రామపంచాయతీ ఆదాయం కలిగిన అతి పెద్ద పంచాయతీగా చెప్పవచ్చును, ఈ తిరుచానూరు పంచాయతీకి ఎక్కువ ఆదాయం చేకూరేది ప్రైవేట్ టూరిస్ట్ బస్టాండ్ వలన, దీనికి సంబంధించి సోమవారం తిరుచానూరు గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ అధికారులు సురేష్ నాయుడు కార్యదర్శి మాధురి ఆధ్వర్యంలో వేలంపాటి నిర్వహించారు. అందులో సీల్డ్ టెండర్ ద్వారా ఒకరు రెండు కోట్ల 99 లక్షలు 70 రూపాయలకు టెండర్ వేయగా, మరొకరు రెండు కోట్ల 98 లక్షల రూపాయలకు టెండర్ వేయడం జరిగింది. అయితే ఓపెన్ గా నిర్వహించిన టెండర్ వేలంలో కూటమి నాయకులు తో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. అందులో తిరుచానూరు జనసేన పార్టీకి చెందిన వెంకట్ రాయల్ 3 కోట్ల 51 లక్షల రూపాయలకు తిరుచానూరు ప్రైవేట్ టూరిస్ట్ బస్టాండ్ వేలంలో పాడుకున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పార్టీకి చెడ్డ పేరు రాకుండా తెలుగుదేశం నాయకులకు మరియు అధికారులకు సందేశం పంపించి ప్రశాంతంగా జరగాలని సూచనలను ఇచ్చారు. తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి అధ్యక్షతన కూటమి నాయకులు తిరుపతి రూరల్ జనసేన అధ్యక్షుడు వెంకట్ రాయల్ టెండర్ ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ తిరుచానూరు పంచాయతీలో టెండర్ వేయాలంటే అడ్డుకునేవారని, ఈ కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అవరోధాలు లేకుండా ప్రతి ఒక్కరు వేలంలో పాల్గొనేలా వేలం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుపతి రూరల్ (మండలం) టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, అల్మినేని మధు, మధు శేఖర్, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, దామా సాయి రాయల్, హరి రామ్ రెడ్డి, వాసు, గణపతి నాయుడు, శ్రీధర్ నాయుడు, డిస్కో శివ, తదితరులు పాల్గొన్నారు.

# మెన్ అండ్ ఉమెన్ బాడీ బిల్డింగ్ పోటీలు





**శారీరక సొష్టవంతో పాటు దేహ దారుద్యం: డాక్టర్ వై. ప్రవీణ్**

తిరుపతి మార్చ్ 24 మనం న్యూస్. : మెన్ అండ్ ఉమెన్ బాడీ బిల్డింగ్ పోటీలు వల్ల పురుషులతో పాటు మహిళల్లో శారీరక సొష్టవంతో పాటు దేహదారుధ్యానికి ఉపయోగపడుతుందని గోల్డెన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు మరియు తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. ప్రవీణ్ అన్నారు .సోమవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక యూత్ హాస్టల్ నందు తిరుపతి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా మరియు తిరుపతి జిల్లా సంయుక్తంగా ఏడవ పురుషుల బాడీ బిల్డింగ్ మరియు మహిళల బాడీ బిల్డింగ్ అలాగే పురుషుల మోడలింగ్ మరియు మహిళల మోడలింగ్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోల్డెన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మరియు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెన్ ఫిజిక్ మరియు విమెన్ ఫిజిక్ పోటీలు జరగడం వలన పురుషులు మరియు మహిళల్లో అవగాహన పెరిగి వారి శారీరక సొష్టవంతో పాటు దేహదారుధ్యానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు మెన్ ఫిజిక్ మరియు ఉమెన్ ఫిజిక్ విభాగాల్ని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ లో చేర్చడం అభినందనీయమని అన్నారు. బాడీ బిల్డింగ్ పోటీలలో ఎస్ మనీ, ప్రసన్న కుమార్ రెడ్డి ఆదినారాయణ నవీన్ రోహిత్ విగ్నేష్ విజేతగా నిలిచారు మెన్ మోడలింగ్ నందు ఆదిత్య విమెన్ మోడలింగ్ నందు నికిత, గాయత్రి , భావన ,సిమ్రాన్, విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్ , అధ్యక్షులు ఈశ్వర ప్రకాష్ , రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు , డాక్టర్ కే.రామచంద్ర, యోధ గ్రూప్ ఛైర్మన్ బి.ఎన్.ఆర్ యోగేష్ ,ఒలంపిక్ స్టేషన్ మిస్ యూనివర్స్ విమెన్ ఫిజిక్ సాయక్ హజ్ రూమ్ (బాంబే )సెక్రటరీ ఆర్ శ్రీధర్ మరియు అసోసియేషన్ సభ్యులు జి.హరి , పి.నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిసిన ముస్లిం సోదరులు

శ్రీకాళహస్తి, మార్చి 24,మనం న్యూస్. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లిం సోదరులకు చేస్తున్న సేవలకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు బొజ్జల కుటుంబం చల్లగా ఉండాలని అల్లాని దువా చేస్తామన్నారు.శ్రీకాళహస్తిలో ఈదులగుంట ఈద్గా మైదానంలో. ముస్లింలకు పవిత్రమైన నమాజ్ వాల్ కట్టించడం, ముళ్లపదలతో నిండి ఉన్న స్థలాన్ని క్లీన్ చేసి ఇవ్వడం జరిగింది. పాడు పడిపోయిన విధంగా ఉన్న షాదీ మహలను అందంగా రంగులతో,లైటింగ్ తో, సిమెంట్ మరమ్మత్తులు చేయించిఇవ్వడం జరిగింది. గతంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ముస్లిం సోదరులకు 2ఈద్గా స్థలాలు. 4షాది మహల్. బరియల్ గ్రౌండ్ కాంపౌండ్ వాల్స్. ఈద్గా కాంపౌండ్ వాల్స్. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన తనయుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లింల అభివృద్ధి కొరకు అసెంబ్లీలో ముస్లిమ్స్ బాధల గురించి స్పీకర్ కుసీఎం చంద్రబాబునాయుడు కి. నారా లోకేష్ కి,మైనారిటీ



మంత్రి ఫరూక్ కి ఈద్గ్.షాది మహల్ గురించి అనేక ఇబ్బందుల గురించివివరించడం జరిగింది. అభివృద్ధి పనులు జరిపించడం శ్రీకాళహస్తి ముస్లిం సోదరులకు ఆనందంగా ఉందని ఈ రంజాన్ నెలలో ఆయన పేరుతో ప్రతి ముస్లిం సోదరుడు అల్లాను దువా చేస్తామని ఆయన చల్లగా ఉండాలని కోరుకుంటామనితెలిపారు.కార్యక్రమంలోరాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి. షాకీర్ అలీ. జామియా మసీద్ అధ్యక్షులు. బిఎస్. అక్రం సాహెబ్. గవర్నమెంట్ ఖాజీ. మున్నా సాహెబ్. హఫీజ్.రెహనా.పట్టణ మైనార్టీ అధ్యక్షులు. షఫీ. మాజీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్. ఖాదర్ బాషా. ఖలీల్ భాషా16వ వార్డు అధ్యక్షుడు. మీర్జా. ఐ టిడిపి.ఖాదర్.17వార్డు బూత్ ఇంచార్జ్.సాజిద్. ఆరిఫ్. అంజద్ భాష. తాజుద్దీన్. రషీద్. నయీమ్. జావిద్. తదితర మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి.

**తహసిల్దార్ కే వెంకటరమణ.**

రామచంద్రాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన వినతులను రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేసి రికార్డులను పరిశీలించి త్వరితగదన పరిష్కరించాలని తహసిల్దార్ కే వెంకటరమణ అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. పోలీస్,విద్యాశాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు, పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలలో సమస్యలపై అర్జీలు పెట్టుకున్న అర్జీదారునికి సమస్య పరిష్కరించి సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను



శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జీవో నెంబర్ 30 మేరకు ప్రభుత్వ భూములలో 2019కి ముందు నిర్మించుకొని నివాసముంటున్న పేదవారికి ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి సచివాలయాలలో దరఖాస్తులు చేయించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో10 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. అలాగే మార్చి 31వ తేదీలోగా రేషన్ కార్డుకు ఈ కేవైసీ 100% పూర్తి చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.అన్వర్ భాష, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అమృత, మండల సర్వేయర్ రమేష్ బాబు, మండల విద్యాశాఖ అధికారి మార్కండేయనాయుడు, హౌసింగ్ ఏఈ మహేష్ నాయుడు, ఇరిగేషన్ ఏఈ ఎత్తి రాజులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ రాజు. ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు ఝాన్సీ, శ్రీనివాసులు, మల్లికార్జున్, ప్రదీప్ నాయుడు, నరసింహులు, వెంకటరమణ, బాబు, గుణ భూషణ్ నాయుడు, కమ్యూనిటీ సర్వేయర్ మణి రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# రూ. 17.50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి

రామచంద్రపురం : పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ.... ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ17.50 వేల రూపాయల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి రూరల్, రామచంద్రాపురం, చంద్రగిరి, పాకాల మండలాలకు బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న మమ్మలను ఆర్థికంగా ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయా మండలానికి చెందిన టిడిపి నాయకులు ఆరి లీలా మోహన్ నాయుడు, మేకల తిరుమలరెడ్డి, కే నరసింహారెడ్డి,





కోరా హరి ప్రసాద్, బీసీ సెల్ నాయకుడు మాదాసు మాధవయ్య, మురళి రెడ్డి, ఎస్ఎస్సి అధ్యక్షుడు చిరంజీవి, బొడ్డు సోము రాయల్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పూతలపట్టు నియోజకవర్గ నాయకులతో

# సమావేశమైన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

బంగారుపాళ్యం మార్చి 23 మనం న్యూస్: టిడిపి బలపడాలంటే గ్రామస్థాయి నుండి పార్టీ కార్యకలాపాలు మరింత ప్రబలంగా కొనసాగాలి.. కుటుంబ సాధికార సారధుల నియామకం ద్వారా ప్రతి కార్యకర్తలకజ స్పష్టమైన భాధ్యతలు కేటాయించబడతాయి.. ఏప్రిల్ 15లోపు క్లస్టర్, యూనిట్, మండల బూత్, వార్డు కమిటీల నియామకం పూర్తి చేయాలి. గ్రామస్థాయిలో నాయకత్వాన్ని అభివృద్ధి చేయడమే పార్టీ భవిష్యత్తును మెరుగుపరిచే మార్గం.. పూతలపట్టు శాసనసభ్యులు డా..కలికిరి మురళీమోహన్..

లుగుదేశం పార్టీ (టిడిపి) సంస్థాగత ఎన్నికల ప్రణాళికలో భాగంగా కుటుంబ సాధికార సారధుల నియామకం ప్రక్రియ వేగవంతం చేయాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు పూతలపట్టు నియోజకవర్గ మండల నాయకులను సూచించారు. సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూతలపట్టు నియోజకవర్గ యూనిట్ ఇంఛార్జ్, క్లస్టర్ ఇంఛార్జ్స్, బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ మరియు టిడిపి నాయకులతో జరిగిన సమావేశానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ముందుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను నాయకులకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, గ్రామ స్థాయిలో






మద్దతుదారులను సమీకరించేందుకు కమిటీల ఏర్పాటు గురించి కీలక సూచనలు చేశారు. ఏప్రిల్ 15లోపు కమిటీల ఏర్పాటు

పార్టీ శ్రేణుల సమర్థతను పెంచేందుకు క్లస్టర్, యూనిట్, మండల కమిటీ, బూత్ కమిటీ, వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని నేతలు తీర్మానించారు. ఈ కమిటీలను ఏప్రిల్ 15వ తేదీలోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్‌లను నియమించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని మురళీమోహన్ గారు సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం గ్రామ స్థాయిలోనే బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు నేతలకు తెలిపారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా, పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ కమిటీల ద్వారా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నేతలు అందరూ క్రమశిక్షణతో, సమర్థవంతంగా పార్టీకి సేవలు అందించాలని మురళీమోహన్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నేతలు క్లస్టర్ బూత్ కమిటీలు మరియు మండల కమిటీలు నాయకులు పాల్గొన్నారు.

# స్మశానాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి

**అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం.**

సత్యవేడు, మార్చి 24,మనం న్యూస్. స్మశానాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులుదృష్టిసారించాలనిసత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,టిడిపి మాజీ మండలాధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,వరదయ్యపాలెం టిడిపి మండలాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి,వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఇప్పటికీ పలు స్మశానాల్లో సరైన వసతులు లేవన్నారు.కనీసం ప్రతి స్మశానాల్లో రోడ్లు, నీటి వసతి కల్పించడానికి బోర్లు వేయడంపై దృష్టి సారించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్కు సూచించారు. ప్రతి మండలానికి ఇరిగేషన్ పనులకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ,వరదయ్యపాలెం, నాగలాపురం,పిచ్చాటూరు మండల కేంద్రాల్లో కొత్తగా బాలికల ఉన్నత పాఠశాలలను ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంజూరు చేయడం జరిగింది అన్నారు. వరదయ్యపాలెం,రేపల్లెవాడ తదితర ప్రాంతాలలో తాగునీటి పథకాలకు 24 కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు. బీసీ కార్పొరేషన్ కు సంబంధించి అర్హులైన పేదలందరికీ బ్యాంక్ అధికారులతో మాట్లాడి రుణాలుఅందేలాచూడాలన్నారు.దీంతోపాటు అధిక శాతం మంది మహిళలు టైలరింగ్ శిక్షణ తీసుకునేలా అవగాహన



కల్పించాలన్నారు.శిక్షణ పూర్తయిన తర్వాత లబ్ధిదారులందరికీ ఉచితంగా కుట్టు మిషన్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన చెప్పారు.టిటిడి కళ్యాణ మండప నిర్మాణ విషయంలో ఇప్పటికే స్థలం అప్పగింత,పనులు సంబంధించిన టెండర్లు కూడా పూర్తి అయినందువల్ల దీనిపై అపోహలు వీడాలన్నారు.కళ్యాణ మండప నిర్మాణానికి అప్పగించిన స్థలంలో ఇంకా వారపు సొంత కొనసాగడాన్ని ఆయన తప్పు పట్టారు.ప్రత్యామ్నాయ స్థలాన్ని చూసుకుంటే అన్ని విధాల సహకరిస్తామన్నారు.దీనిపై అవసరమైతే మరోసారి టిటిడి ఈవోను కలుస్తానన్నారు.వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ కొనసాగుతున్నట్టు చెప్పారు.రైతులందరూ తప్పనిసరిగా ఆయా సచివాలయాలకు వెళ్లి వ్యవసాయ అసిస్టెంట్ల వద్ద నమోదు చేసుకోవాలన్నారు.రాయితీ ధరలపై తైవాన్ స్ప్రేయర్స్, ట్రాక్టర్స్ మడకలు,బ్లేడ్లు,రోటవేటర్ అందుబాటులో ఉందన్నారు.

సమావేశానికి రెవిన్యూ డిటి త్యాగరాజ్,వ్యవసాయ శాఖ ఏవో మురళి,పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి,వెలుగు కోఆర్డినేటర్ శివకుమార్,హౌసింగ్ ఇంచార్జి ఏఈ భానుప్రకాష్,ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుడు హేమభూషణం,టిడిపి నాయకులు మురళి( కోళ్ల చిన్న)శశిమోహన్ నాయుడు,జడేరిబాబు,నారాయణ,రమణ,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

సత్యవేడు, మార్చి24,మనం న్యూస్. నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.సోమవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన టిడిపి నేతలతో కలిసి 10 మంది బాధితులకు 12 లక్షల 56 వేల రూపాయలు సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ బాధితులను అన్ని విధాల ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు ఉంటారన్నారు.పేద వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను దసలవారీగా అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమానికి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,టిడిపి మాజీ మండలాధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,వరదయ్యపాలెం టిడిపి మండలాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి,ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుడు హేమభూషణం,టిడిపి నాయకులు మురళి( కోళ్ల చిన్న)శశిమోహన్ నాయుడు,జడేరిబాబు, నారాయణ,రమణ,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లింపు హర్షనీయం

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతాభివందనాలు: వాకాటి హరికృష్ణ



తిరుపతి మార్చి 24 మనం న్యూస్. : ఎంతోకాలంగా ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బకాయిలను 6200 కోట్ల రూపాయలు చెల్లింపునకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టిన సందర్భంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలతో ముఖ్యమంత్రి కి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు . సోమవారం స్థానిక సత్యనారాయణపురం సమీపంలోని కార్యాల యం వద్ద అఖిల గాండ్ల తిలి కుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలను చెల్లించడానికి (6200 కోట్లు) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఉద్యోగులకు తీపి కబురు లాంటిదని , మిగిలిన అన్ని పెండింగ్ బకాయిలు కూడ త్వరలోనే చెల్లిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం వారు థాంక్యూ సీఎం సార్ అనే నినాదాలతో పోరెత్తి పోయేలా ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు .

### క్షయ వ్యాధిపై విద్యార్థులకు

## అవగాహన కల్పించిన ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు




బంగారుపాళ్యంపూతలపట్టు మార్చి 24( మనం న్యూస్) ప్రపంచక్షయవ్యాధిదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎస్వి నర్సింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేర్లి షారోన్ ఆధ్వర్యంలో పూతలపట్టు ఉన్నత పాఠశాలలో ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్వీ నర్సింగ్ కళాశాల విద్యార్థులు బొమ్మలాట ద్వారా క్షయ వ్యాధి నివారణ పై అవగాహన కల్పించారు.టీబి వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాధి యొక్క లక్షణాలు, నివారణ చర్యలు మరియు డాట్స్ చికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవి ప్రియఎస్ వి కళాశాల అధ్యాపకులు. ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ



సత్యవేడు, మార్చి 24,మనం న్యూస్: క్షయ వ్యాధి ఒక ప్రాణాంతకరమైన అంటువ్యాదని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సురేష్ అన్నారు.. ప్రపంచ టీబీ డే సందర్భంగా సోమవారం సత్యవేడు గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ట్యూబర్ క్యూలోసిస్ క్రిములు వల్ల క్షయ వ్యాధి వ్యాపిస్తుందన్నారు.ఇదిఊపిరితిత్తులపైప్రభావంచూపుతుందన్నారు.మూడు వారాల కన్న దగ్గు,రక్తంతో కూడిన శేష్మం,రాత్రిపూట చెమటలు పట్టడం,ఆకలి లేకపోవడం లక్షణాలు కనిపిస్తేవైద్యులనుసంప్రదించాలన్నారు.ఈ లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్ష నిర్వహించుకుని చికిత్స తీసుకోవాలన్నారు. టీబీ రహిత సమాజం కోసం ఈ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార సహాయంగా వెయ్యి రూపాయలు నగదును అందజేస్తున్నట్టు టీబీ యూనిట్ సూపర్వైజర్ అనూష పేర్కొన్నారు.తదనంతరం టీబీ మందులతో సకాలంలో చికిత్స పొంది వ్యాధిని నివారించడం తేలికని ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా.హరినాథ్,డా.సోహైల్, డా. ప్రేమ,బాలశివ,ల్యాబ్ సూపర్వైజర్ ప్రకాష్,దాసు కుప్పం ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,షణ్ముగనాద్,సచివాలయం ఏఎన్ఎంలు ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత కు మత్తు పదార్థాలు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై సూచనలిస్తున్న సిఐ కత్తి శ్రీనివాసులు.



బంగారుపాళ్యం మార్చి 24. మనం న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రంలో సోమవారం బంగారుపాళ్యం మండల అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో యువత కు డ్రగ్స్ వలన కలిగే అనర్తాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సిఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ, మండలంలోని డ్రగ్స్, గంజాయి పదార్థాలు విక్రయించిన వారి పై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా గ్రామాల్లో మత్తు పదార్థాలకు అలవాటు ఉంటే (లేదా) అమ్ముతుంటే తమకు తెలియజేయాలని ప్రజలకు సూచనలు చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఆవులు కొటంలో కట్టేసి ఇండ్లలో ఉంటే దొంగిలించకపోతే పట్టుకోవడం మళ్ళీ కష్టమని ఎందుకంటే కోతకు కూడా ఇచ్చేయవచ్చని రైతులు జాగ్రత్తగా ఉండాలని, ముఖ పరిచయం లేని వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతుంటే తమకు సమాచారం అందించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని,రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనముల ను నడపాలని తెలిపారు.ఎక్కడయినా మత్తు పదార్థాలను వాడుతుంటే మాకు సమాచారం ఇవ్వాలని బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ కు ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చునని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఫోన్: 944-079-6736: నెంబర్ ను సంప్రదించాలని కోరారు

